## ఆత్మసంభంధమైన కట్టడపురాయి నెం: 143

# అది నీలోని అంతరంగమైయున్నది

## (It is the inside of you)

దేవుని వాక్యమును, అనగా యుగయుగములలోను తరతరములలోను మరుగు చేయబడియున్న మర్మమును, అన్యజనులలో ఈ మర్మము యొక్క మహిమైశ్వర్యము ఎట్టిదో అది, అనగా మీయందున్న క్రీస్తు మహిమ నిరీక్షణయై యున్నాడను సంగతిని దేవుడు, తపరిశు దులకు తెలియ పర్చగోరి, యిప్పుడు ఆ మర్మమును వారికి బయలు పరిచెను. (కొలస్సీ. 1:26-29).

దీనిని గూర్చి దేవుని యొక్క ప్రవక్త ఏమన్నాడో వినండి: ఎవరోనన్ను అడిగి ఇలా అన్నారు. అలాగైతే ఆయన గెత్సెమనె తోటలో ఎవరికి ప్రార్ధన చేశాడు? (మత్తయి 26:36-45) నేనన్నాను, నేను దానికి జవాబిస్తాను, నేను దీనికి జవాబిచ్చినప్పుడు నీవు పరిశుద్ధాత్మను కలిగియున్నావని నమ్ముచున్నానా? "అవును". నేనున్నాను. లి అలాగైతే నీవు ఎవరికి ప్రార్ధన చేస్తున్నావు? నీవు ఆయనకు ప్రార్ధన చేయుచున్నప్పుడు ఆయన ఎక్కడ యున్నాడు? ఆయనను కలిగియున్నావని నీవు చెప్పినప్పుడు, ఇంకను నీవు ఆయనకు ప్రార్ధించుచున్నావు. నిజానికి అది నీ అంతరంగములో యున్నది. (2) ప్రజలు, ఏదో ఒక చిన్న ఆలోచను కలిగిన వారైదానితో క్రూరముగా పరుగు తీస్తారు, నీవు చూడు, అది ఆ మార్గములోనే వెళుతుంది. (1)

సోదరుడా, సోదరీ, ఆ దైవత్వము నీలోయున్నది. కొంతకాలమైన తరువాత లోకము మరియెన్నడును నన్ను చూడదు, అయితే మీరు నన్నుచూతురు, నేను మీ లోనూ మీ తోను, యుగసమాప్తిపర్యంతముంటాను (యోహాను 14:19-20), నీలోయున్న క్రీస్తు, హల్లెలూయ పశువుల తొట్టెలో యున్న యేసును మనము ఆరాధించుట లేదు, కాని నీలోయున్న క్రీస్తు, పరిశు దాత్మ, జీవితము యొక్క నిరీక్షణ హల్లెలూయ సృష్టికర్త, దేవుడే స్వయముగా మనిషిలో జీవించుచున్నాడు. (కొలస్సీ 1:26-27) (3)

నేను ఒక ప్రశ్న అడుగుతాను. "ఒక క్రైస్తవుడు," అదే నీలోయున్న క్రీస్తు మరియు క్రీస్తునీలో యున్నట్లైతే, అప్పుడు వాక్యము నీలో యున్నది. అలాగైతే వాక్యము నీలో యున్నప్పుడు, వెలుగు ప్రకాశిస్తున్నప్పుడు, నీవు దానికి బయట ఎలా నడవగలవు? (కీర్తన 119:105) చూడండి, అదే ప్రశ్న. ఇప్పుడు లోపల యున్నది అదే వెలుగు. సాయంకాలపు వెలుగు ప్రకాశించుచున్నది. (జెకర్యా 14:7). వధువు వృక్షము చిగురించు చున్నది. (4)

ఇప్పుడు అక్కడ కూర్చొని ఇలా చెప్పేప్రజలను నీవు గమనిస్తావు. "బాగుంది, నేను ప్రభువును అంగీకరించాను," అంటారు (యోహాను 1:12-13) దాని కొరకు వారిమాటను తీసుకొనుము. నేను తీసుకొంటాను. నేను తీర్పుతీర్చలేను. దేవుడే తీర్పు తీర్చుతాడు. అయితే ఇప్పటి నుండి పది సంవత్సరముల తరువాత, వారు కొంచెము కూడా అభివృద్ధి చెందలేదు. సరిగ్గా అక్కడే తిన్నగా పాత స్థలములో కూర్చొని యున్నారు.

చూడండి. మనము రోజూ ఎదుగుతాము. ప్రతిరోజు మన హృదయము ఆకలి గొంటుంది, ముందుకు కదులుచూయుంటుంది. అక్కడ ఏదో నీలోపల ఎదుగుచున్నది. (2 పేతురు 3:18, కార్య 12:24:19:20) ఆమెన్. నీవు ఇంకా పెద్దవాడవగు చున్నావు. బయటకు విస్తరించుచున్నావు. పౌలు కొరింథీ సంఘముతో చెప్పాడు, అన్నాడు. మీరు ఎదుగుతున్నారు, ఎదుగుచున్నారు (1 కొరింథీ 3:1-8 : హెబ్రీ 6:11-14, 6:1-3). అయితే మీరు భోదకులుగా యుండవలసి యుండగా, ఇంకనూ చిన్నబిడ్డలుగా ఉపదేశమును కోరుచున్నారు, మీరు బోధకులుగా తప్పక యుండవలసిన సమయములో, అక్కడ ఏదో ఎదుగుచున్నది, దానిని పెద్దదిగా చేస్తుంది, పరిశుద్ధాత్మ, ఎదుగుచున్నది.

నూతన జన్మ.... ఒక జన్మలో, లోపల నుండి ఒక బిడ్డ బయటకు జన్మించినప్పుడు, బిడ్డ, అది జీవించినట్లైతే, అది ఎదుగు తుంది. ఆబిడ్డ ఎదుగని యెడల, అలాగునే అతడు మిగిలియుంటే, అది నిజమేనా? బాగుంది, ఒక జన్మలో వలయున్నప్పుడు, అది తప్పక ఎదుగదా? నీ హృదయములో యున్న క్రీస్తు. రోజు తప్పక ఎరుగవలసియున్నాడు (యోహాను 3:30) ఇంకా పెద్దవాడగు చున్నాడు.

ఎక్కువ శక్తి వంతుడుగా మారుచున్నాడు. విషయములను బాగుగా గ్రహించుచున్నాడు. క్షమించుచున్నాడు. దేవుడునడినట్లుగా క్రీస్తు నీలో రూపించబడు వరకు అతడు నడుస్తున్నాడు. అదే మహిమ నిరీక్షణ (గలతీ. 4:19: కొలస్సీ 1:26-28) (5)

నీవు పుండుకు బయటమందు వ్రాసినట్లైతే మరియు అది స్వస్థపడాలని నీవు కోరినట్లైతే, ఏవైద్యుడైనానీకు చెప్పగలదు, అది ఇంకా దానిని హీనముగా చేస్తుంది, అది అలాచేయడా? ఆదిలోపలను నుండి బయటకు స్వస్థపడవలసి యున్నది. మరియు ఆ విధానము లోనే క్రైస్తవ్యమున్నాది. అది సంఘములో చేరుటకాదు లేక మరేదో కాదు, అదిలోపట నుండి బయటకు వస్తున్న స్వస్థతయై యున్నది. నీ యొక్క మార్పు, హృదయములో నుండి, మనస్సులోనికి, నీ జీవితములోనికి వస్తున్నది. (6)

ఎలా మనలో ప్రతి ఒక్కరు విడిపించబడిన సమయమునకు వెనుకకు వెళ్లగలిగి నట్లైతే, అది మనకు ఎలాటి భావనమైయున్నదో... నా యొక్క సొంత అనుభములో నాకు గుర్తున్నది. ఎలా. నా చిన్న బాల్యహృదయము దేవునిని తాకుటకు ఎలా ఆరాటపడినదో నేను తలంచాను, నేను పైకి వెళ్ళ గలిగితే, ఆయన తలుపును తట్టి, కొంచెము ఆయనతో మాట్లాడాలను కొన్నాను. (13:3, 23:1-3). నేను నా పేరును మర్చిపోతాను. కొన్ని సార్లు నా పేరును సహితము మర్చిపోతాను. కాని ఆయన నన్ను పాపము నుండి విడిపించిన ఆఘడియను, నేను ఎన్నడూ మర్చిపోలేను. నా అంతరంగములో ఏదో సంభవించియున్నది, అది నాకు గొప్ప ఘడియలు గుండా, చీకటిగుండా సహాయపడియున్నది. అదే నా విడుదల ఘడియ, పాపపు బరువులు నన్ను విడిచిపెట్టినవి (హెబ్రీ 2:1-3 మరియు నేను ఒక క్రొత్తవ్యక్తి నయ్యాను. అప్పటి నుండి నేను క్రీస్తుయేసులో ఒక నూతన సృష్టిగా మార్చబడియున్నాను (గలతీ 6:14-15) (17) మీకు తెలుసా, ఒక గొర్రెఎంతో మృదువైన మరియు ఒక వింతైన జంతువు. మీకు తెలుసా, ఉన్నిని ఉత్పత్తి చేయవలసినదిగా, అది ఎన్నడూ అడుగబడలేదు. అది ఉన్నిని సహజముగానే కలిగి యుండుటకు అడగబడింది, ఎందుకంటే అది ఒక గొర్రెయై యున్నది. అది ఒక గొర్రెగా యున్నంతకాలము, అది ఉన్నిని కలిగి యుంటుంది, ఎందుకంటే అది దాని స్వభామైయున్నది (యోహాను 10:1-5, 26-30)

అది అలాగునే క్రైస్తవ సంఘముతోయున్నది. మనము ఫలములను ఉత్పత్తి చేయవలసినదిగా ఎన్నడూ అడుగబడలేదు. కాని మనము ఫలములను కలిగి యుండ వలసినదిగా అడగ బడ్డాము (మత్తయి 7:15–20).

గలతీ. 5:22–23లో చెప్పబడింది. ఆత్మ యొక్క ఫలమేదనగా ప్రేమ, సంతోషము, విశ్వాసము, సమాధానము, ధీర్ఘశాంతము, దయాశుత్వము, మంచితనము, సహనము , ఇవి ఉత్పత్తి చేసేవి కావు. అవిలోపల నుండి బయటకు వచ్చే ఉత్పత్తులై యున్నవి. మనము జీవించే భాహ్యా జీవితము, మనలోపట ఏమున్నదో ఋజువు చేస్తుంది. ఇప్పుడు, మనము ఎల్లప్పుడు దీనిని ఉత్పత్తిచేయుటకు, ఆత్మ ఫలములను ఉత్పత్తిచేయుటకు ప్రయత్నించాము, మరియు ఎల్లప్పుడు వేషధారులుగా మనము బయటకు వచ్చాము, కారణము నీవు క్రైస్తవ్యమును ఉత్పత్తి చేయలేవు. అది నీలో జీవించుచున్న ఆత్మయొక్క అనుభమై యున్నది, అది దానికై అది ఫలములను ఫలిస్తుంది. నీవు దానిని ఉత్పత్తి చేయలేవు (యోహాను 15:1–16)

మీకు తెలుసా, సాధారణ పద్ధతి ప్రకారము కోడిపిల్లలను పొదుగుటకు, వాటిని కోడి క్రింద పెట్టవలసి యున్నది. అయినా సరియైన వాతావరణము క్రింద (గ్రుడ్డును యుంచి) సట్లైతే, అది ఎలాగైనా దానిని పొదుగుతుంది. సోదరుడా, వినుము, ఒక మనిషి దేవుని ప్రేమించినట్లైతే, సరియైన తిన్నని వాతావరణములోనికి అతడు వెళ్ళినట్లైతే, నేను ఇక్కడ యున్నంత నిశ్చయముగా, అది ఒక క్రొత్తగా పుట్టిన చిన్న బాలుని ఉత్పత్తి చేస్తుంది (యోహాను 3:3–5)

లెక్కించబడేది. అది వాతావరణమే. ఏమి సంభవిస్తుందో గమనించు, మనమధ్య అక్కడ ఒక్క బలహీనమైన వ్యక్తి యుండడు. కుంటి వారు నడుస్తారు, గ్రుడ్డివారు చూస్తారు : మూగవారు తూట్లాడతారు, చెవిటివారు వింటారు, ప్రార్ధన చేయకుండానే లేక ఏమీ లేకుండా, మూగవారు మాట్లాడతారు. అది వాతావరణయై యున్నది.

ఆకారణమును బట్టియే ఆఫ్రికాలో, ఒక్క ప్రార్ధనలో ఇరువది ఐదువేల మంది స్వస్థపడి యున్నారు. ప్రభువు ఒక కార్యమును చేసినపుడు, అది ఒక వాతావరణమును సృజించింది. మరియు వారు దానిలోనికి అడుగు పెట్టారు. సరియైన రీతిలో నీరు ప్రవహిస్తున్న కొనేరు అది (యోహాను 5:1–4). (2)

గోధుమగింజ భూమిలో పడి చావకుండిన యెడల అది ఒంటిగానే యుండును (యోహాను 12:24) మరియు అప్పుడు వాక్యము, ఒక విశ్వాసపు హృదయములోనికి తేబడినపుడు, అది బైబిలులోని ప్రతివాగ్దానమును తిరిగి జీవింపచేస్తుంది. చూడండి? అది తప్పక జీవించవలసియున్నది. అది జీవపు బీజమును కలిగిన వాక్యము మరియు అది సరియైన స్థలములో స్వీకరించబడినట్లైతే, అది తప్పక జీవించాలి. సరియైన పరిస్థితులు క్రింద ప్రతి విత్తనము తిరిగి జీవిస్తుంది, అది సరియైన పరిస్థితి క్రింద ఉంచబడినట్లైతే.

సోదరులారా, నా సోదరులుగా గౌరవముగా మరియు మర్యాధగా దీనిని మీకు చెప్ప నివ్వండి, పరలోకములో క్రీస్తు సింహాసనము ముందు, బహుశ ఈ రాత్రికి ముందే నిలబడవలసిన వాడనైయున్నానని ఎరిగిన వాడనై...... (రోమా 14:10-13) 2 కొరింథీ 5:10-11 కొరింథీ 3:11-15 చూడండి, నేను దీనిని చెప్పవచ్చునా, ఉత్పత్తిని ముందుకు ఎ తెచ్చునది అది ఎల్లప్పుడు వాతావరణమై యున్నది.

మీరు ఒక విత్తనాన్ని బయట నేలలో ఉంచవచ్చు. ఆ విత్తనము ఎంతజీవపు: భీజమును కలిగినదైనప్పటికి లెక్క కాదు, అక్కడ యున్నప్పటికి, అది జీవించుటకు తప్పక ఒక వాతావరణాన్ని కలిగియుండవలసియున్నది. చూడండి? ఆ సూర్యుడు ఒక నిర్ణీతమై శక్తి కి రావలసియున్నది. దానిని ఒక నిర్ణీతమైన వాతావరణమునకు తేవలసి యున్నది. ఒక గ్రుడ్డు ఒక వాతావరణమును కలిగి యుండవలసియున్నది. లేనిచో అది పొదగదు. అది ఎంత ఫలించేదైనప్పటికి లెక్కకాదు, అది తప్పక ఆ వాతావరణమును కలిగి యుండవలసి యున్నది.

ఈ రకమైన వాతావరణము క్రింద నేను జన్మించియున్నాను. నేను ఎక్కడికి వెళ్ళి దర్శించినప్పటికి, చల్లని ప్రపంచము, సువార్త పొలములు లెక్కకాదు, కనీసము నేను నిలబడగలిగి నా కళ్ళుమూసుకొని మరియు ఈ వాతావరణమును గూర్చి ఆలోచించగలను. (6)

ఇప్పుడు, బైబిలు చెప్పింది, విత్తువాడు విత్తుటకు బయలు వెళ్ళినది దేవుని వాక్యమైయున్నది (మత్తయి 13:1-9, 18-23). ఇక్కడున్న వ్యవసాయదారులైన

మీరు విత్తనమును నాటినపుడు, మీకు తెలుసా, మీరు గోధుమలు విత్తినట్లైతే, ఎందుకు, అదిగోధమనే ముందుకు తెస్తుంది. అది సరియైన పర్యవేక్షణలో ఉంచబడినట్లైతే. మీరు ఓట్లు విత్తినపుడు, సరియైన పర్యవేక్షణలో అది ఓట్లను ముందుకు తెస్తుంది.

బాగున్నది, అదే దేవుని యొక్క వాక్యమైయున్నది. ఏ దేవుని యొక్క వాగ్దానము నైనానీవు తీసుకొని, సరియైన వాతావరణములో దానిని యుంచినట్లైతే, దాని జీవములో ఏమున్నదో దానినే అది ఖచ్చితముగా ఉత్పత్తి చేస్తుంది.

మనము సరియైన పరలోక సంభంధపు వాతావరణమును పొందగలిగినట్లైతే, ఏదో సంభవించబోవుచున్నది. చూడండి? వాతావరణము.....(7)

ఈ వాక్యమును మనము మరలా ఉత్పత్తి చేయవలసియున్నది. సిలువ మీద ఉంచవద్దు, ఒక మేకు మీద యుంచవద్దు, కాని సజీవమైన పరిశుద్ధాత్మ యొక్క వాతావరణము క్రింద యుంచండి. అది ఫలితములను తెస్తుంది. దేవుని వాక్యము, సరియైన వాతావరణము క్రిందయున్నప్పుడు, అది ఏమిచేస్తుందని చెప్పబడిందో, దానినే అది ఖచ్చితముగా ఉత్పత్తిచేస్తుంది. అయినను అది తప్పక సరియైన వాతావరణములో ఉంచబడవలెను. నీవు దానిని వేధాంత పాటశాలలో యుంచలేవు లేక అద్భుతములు మరియు సూచక క్రియలను నమ్మని బైబిలు పాటశాలలో ఉంచలేవు. అది ఎన్నడూ ముందుకు బ్రద్దలై జీవమును లేలేదు. వాతావరణము తప్పాయై యున్నది. అయితే నీవు తప్పక దానిని సరియైన వాతావరణములో ఉంచవలెను. ఏరకమైన వాతావరణము? ఒక లోపర్చబడిన వాతావరణము అది ఎదుగు వరకు మరియు జీవమును తీసుకొను వరకు అక్కడ నిలిచియుండుము. (8)

మార్కు 11:22లో యేసు అన్నాడు. “ఎవడైనను ఈ కొండను చూసి నీవు ఎత్తబడి సముద్రములో వేయబడు మని చెప్పి, తనమస్సులో సందేహింపక అతడు చెప్పినది జరుగునని నమ్మిన యెడల, వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. చూడండి? నీవు ఏమి చెప్పియున్నావో దానిని నమ్ముము, మరియు క్రైస్తవుడు తన చుట్టూ ఒక వాతావరణముతో ఎంతగానో గరుతువేయ బడియున్నాడు.

వారితో చక్కగా యుండటానికి మీరు ఇష్టపడే ప్రజలను మీరు ఎన్నడైనా కలుసుకొన్నారా? మీరు వారిని కలిగియున్నారు. ఎందుచేత, వారి జీవితము ద్వారా

వారు జీవించే విధానము ద్వారా, వారు ఆలోచించే కార్యముల ద్వారా, మరియు వారు నీకొరకు కలిగియున్న ప్రేమను బట్టి, వారు ఆ వాతావరణాన్ని సృజిస్తారు.

నీవు ఒక వాతావరణాన్ని సృజిస్తావు, మరియు రోగుల కొరకు ప్రార్ధన చేయుటకు నీవు ఆ వాతావరణములో యుండవలసియున్నావు. చూడండి? అది అదే కార్యమై యున్నది. దురాత్మలను వెళ్ళగొట్టేది, అది ప్రేమయే (9)

ఓ దేవా ఆ ప్రార్ధన చేయుటకు, ఆ పాతకాలమునకు సంఘమును మేల్కొల్పుము. ప్రజలను ఆత్మీయ వాతావరణములోనికి మేల్కొల్పుము. ఓ, రాజ్యములోనికి పిల్లలను తెచ్చుటకు అది అవసరమైయున్నది. అది వాతావరణమును తీసుకొంటుంది.

ఈ రోజున సంఘములో అదే దానిని తీసుకొంటుంది, ఎంతో బిగుసుకు పోయిన సిద్ధాంతము, వేదాంతము కాదు, కాని ఆత్మ సంభంధమైన వాతావరణమును తెచ్చు ఆయన ప్రజలపైన కృమ్మరించబడు సజీవ దేవుని యొక్క ఆత్మయై యున్నది. "నేను దీనిని నమ్ముచున్నామని ఒకరు, మరియు మరొకరు, "నేను అది నమ్ముచున్నాను." అని చెప్పుటకాదు. అప్పుడు పరిశుద్ధాత్ముడు పనిచేయుట కష్టముగా వుంటుంది.

సోదరులారా, ఈ దినమున మనకు అదే అవసరమైయున్నది. మనము ఎంతో వెనుకబడియున్నాము. సంఘము తప్పక ఒక పదిలక్షల మైళ్ళు పైన యుండవలసి యున్నది.

ఆ హిందువుడు అక్కడకు వచ్చి, మన ప్రశస్త సోదరుడు బిల్లీగ్రహంను మొన్నటి దినమున ఆఫ్రికా దేశములో, సజీవమైన దేవుని వాక్యమునకు వ్యతిరేకముగా సవాలు చేసినప్పుడు ఏమిజరిగింది. అది చూపునదేమనగా మనకు వేధాంతమునకు బదులుగా మనకు  మరొక వాతావరణము అవసరమైయున్నది. మనకు అవసరమైనది పరిశుద్ధాత్మయొక్క  శక్తియైయున్నది, మరియు దేవుడు ఏమి చెప్పాడో, అది సత్యమైయున్నదని దానిమీద నిలబడు మనుషులు అవసరమైయున్నారు. మనకు అవసమైనది ఆ వాతావరణమై యున్నది.

బహుశ ఈ వృద్ధిచెందుట యొక్క గొప్పదినమున, మనము అసలైన విషయమును విడిచిపెట్టి, మనము వృద్ధి చెందుట యందు ఆసక్తిని కలిగియున్నాము.

బహుశ మనము ఆయన లేకుండా విసుగుతో ఒక రకముగా దూరముగా వెళ్ళి పోయాము. మనము తప్పక దానిని చేయరాదు. అది వాతావరణమై యున్నది. అదే స్థానములో మనకు క్రీస్తు అవసరమైయున్నది. (10)

ఒక వ్యక్తి తిరిగి జన్మించినప్పుడు అది ఆ మార్గములోనే యుంటుంది. అతని యొక్క అంతరంగములో ఏదో సంభవిస్తుంది. అదే మనగా అతడు ఈ లోకము పట్ల జబ్బుగా, విసుగుచెందుతాడు. అతని చుట్టూ అక్కడ దైవభక్తిగల ఆత్మ యున్నది.

మీరు కూటములో గ్రహించినట్లుగా, నా జీవితము ఆత్మసంభంధమైన కార్యములతో, పనిచేస్తుంది. కొన్ని సార్లు దేనినో అనుకరణ చేయు ప్రజల యొద్దకు నీవు నడిచివెళతావు. చూడండి? "ఓ, బ్రెన్హాం సోదరుడా, నిశ్చయముగా నాకు నీ యందు విశ్వాసమున్నది. నీకు ఎ తెలుసా, అతడు అబద్ధమాడుచున్నాడు. చూడండి? అతని యొక్క పెదవులు అక్కడ మాట్లాడు దానికంటే, అక్కడ ఆత్మ ఇంకాభిగ్గరగా మాట్లాడుచున్నది. అదే వాతావరణమై యున్నది.

నీవు ప్రతిఒక్కరిలో దయగా, సహనముగా మృదువుగా, ప్రతి ఒక్కరిని ప్రేమించుట నీవు నేర్చుకొన్నట్లైతే, అది నీ గృహ జీవితమును సహితము భిన్నముగా చేస్తుంది. అది నీ సహచరులను భిన్నముగా చేస్తుంది. దేవుడు నిన్ను గౌరవిస్తాడు ఇప్పుడు నేను దానిని ప్రయత్నించాను.

ఇప్పుడు, ఒకే విషయమేమనగా, నీవు ఆ పరిస్థితిని మార్చవలసియున్నది. అది నీగృహములో చేయబడవచ్చును. అది నీ సంఘములో చేయబడ వచ్చును. అది నీ దేశములో చేయబడవచ్చును. అది ప్రపంచమంతటిలో జరిగించ బడవచ్చును. అది వాతావరణమే లెక్కించబడయున్నది.

కాబట్టి అది వాతావరణమైయున్నది. నీ అంతరంగములో నీవు ఏమై యున్నావో దాని ద్వారా, నీవు ఆ వాతావరణమును తయారు చేస్తావు. (3) ఓ, యేసు చుట్టూ కొంచెము సేపు నీవు యుండుటను ప్రేమించవా? అద్భుతము!

ఆయన సృజించిన ఆ వాతావరణము ఏమైయుంటుందోచూడు, నేను ఊహించ గలను, అది ఒక పెద్ద గొప్ప ప్రేమ కట్టగా, గౌరవములు, మరియు దైవ భయముగా యుంటుంది. (11)

ఇప్పుడు, మనము తప్పక ఏమి చేయాలో, ఆయన వాక్యము ద్వారా ఆయన తన జీవమును మనకు ప్రతిభింభింప చేసినపుడు మనము తప్పక దేనివైపు చూడాలో, యేసుమనకు మాదిరిని ఇచ్చియున్నాడు. మనము. దేవుని యొక్క అర్ధములోనికి చూసినపుడు, మనము తప్పక ఆయనతో గుర్తింపబడునట్లుగా మనము చూడాలి. అది ఒక పరిపూర్ణమైన మాధిరియై యున్నది.

ఇప్పుడు, జీవితపు దారిని మనము వెళుతూయుండగా, మనము ఏమై యున్నామో మన పోలికను, మన గుణశీలములుస్తుంది. ప్రతి ఒక్కరికి అది తెలుసు. నీవు, నీవు జీవిస్తుండగా, ఆ ప్రకారముగానే నీ గుణశీలము, నీవు ఏమైయున్నావో దానిలోనికి మలుస్తుంది. ఇప్పుడు, నీవు వారి చుట్టూ యుండుటకు ఇష్టపడే ప్రజలను ప్రేమిస్తావు, అయినను వారు  నీ సమాజమునకు లేక నీవు వేసిన గీతలో ఖచ్చితముగా లేనివారు, మరియు, మరలా,  వారు ఒక భిన్నమైన జాతిగా యుండవచ్చు, నల్లవారు, లేక గోధుమరంగు వారు లేక పసుపు రంగువారు. కాని అక్కడ వారి గుణశీలము గురించి ఒకటున్నది. సరిగ్గా నీవు వారి సముఖములో యుండుటను ప్రేమిస్తావు. కారణము ప్రతివ్యక్తి, వారిసొంతగా శక్తిని ఉత్పత్తి చేయు ఒక చిన్నదైనమోగా యున్నారు, మరియు నీవు ఒక వాతావరణమును బయటకు విడుస్తావు.

తరువాత నీవు చక్కని ప్రజలను చూస్తావు. కాని ఇంకనూ నీవు ఎల్లప్పుడు వారికి దూరముగా వెళ్ళి పోవుటకు సంతోషిస్తావు. దానికి కారణము నీ చుట్టూ అలాటి వాతావరణమును వారు సృష్టిస్తారు. వారికి వ్యతిరేకముగా ఏమియులేదు, వారు చక్కని ప్రజలు, కానివారున్న వాతావరణము నీకు ఇష్టము లేదు. మరియు వారి యొక్క గుణశీలము  వారు ఏమైయున్నారో, దానినే అది తయారుచేస్తుంది. (12)

వారు నీళ్ళతో బాప్తిస్మము పొందుటమాత్రమే కాదు, అది కేవలము అంతరంగములో జరిగిన కార్యమునకు, ఒక భాహ్యా సూచనయైయున్నది. బైబిలు చెప్పింది, విశ్వాసమొక్కటే. ప్రభువు ఒక్కడే, బాప్తిస్మమొక్కటే. (ఎఫెసీ 4:4-6), మరియు బాప్తిస్మము ఆత్మసంభంధమైన బాప్తిస్మము. శరీరము కడుగ బడింది, అది ఒక ఉదాహరణ, లేక అంతరంగములో ఏదో సంభవించియున్నదని ఒక సూచన. కాని

ఆ ఆత్మతప్పక పరిశుద్ధాత్మతో బాప్తిస్మము పొందవలసి యున్నది, అది నిత్యత్వమై యున్నది. మానవ స్వభావములోనికి చుట్టూవచ్చి, ఒక విశ్వానిగా అతనిని తయారు చేస్తుంది. (20)

అప్పుడు, మనము ఏమిచేస్తున్నామో మనకు తెలియదు, మనము ఏమిచేస్తున్నామో అది ఎలాటి ప్రభావమును, ఇతరుల మీద కలిగియుంటుందో, బైబిల్ చెప్పింది. “మనషులందరి చేత చదువబడే, వ్రాయబడిన పత్రికలమై మనమున్నాము” (2 కొరింధీ 3:1–3). అదే మనగా, ఎంతో బిగ్గరగా నీ జీవితము ప్రజల చేత చదువబడుతుంది, చివరకు నీ సాక్ష్యము, నీజీవితమునకు భిన్నముగా యున్నట్లైతే, ఏ ప్రభావము లేకుండా యున్నట్లైతే, అదే నీవు అంతరంగములో కలిగియున్నావు. అదే ప్రజలు చదువుతారు, నీవు ఎక్కువగా చెప్పేది కాదు, కాని నీవు ఏమై యున్నావో అది, చూడు, నీవు ఎవరిమీదో పిన్నునుగ్రుచ్చినట్లుగా, ఏదోచెప్పి “ఇది అదే, పలానానది”, అని అంటే, అప్పుడు నీ జీవితము వారు చెప్పిన దానికి భిన్నముగా యుంటే, అప్పుడు ఎవరైనా నీగురించి చెప్పేదాని కంటే, నీ సాక్ష్యము ఎంతో బిగ్గరగా యున్నది. అవును దానిని సరిగ్గా నీమనస్సులో యుంచుకొనుము అదేమనగా మనము ప్రతిరోజు ప్రభావములను తెస్తున్నాము, మరియు నీవు జీవించే జీవితము, నీ అంతరంగములో ఏమున్నదో దానిని ఋజువు చేస్తుంది. నీవు దానిని మార్చలేవు. అది ప్రతిభింభిస్తుంది. ప్రతివ్యక్తి, అతడు అంతరంగములో ఏమై యున్నాడో, దానిని బయటకు ప్రతిభింభిస్తాడు.

క్రైస్తవులమని, సాక్ష్యమును మనము తీసుకొన్నట్లైతే, నేననుకొంటాను, ఒక పురుషుడు ఎ లేక ఒక స్త్రీ కలిగియుండే అత్యంత గంభీరమైన కార్యములలో ఒకటి, ఒక బాలుడుగాని, ఒక బాలికగాని చేసేది. అతడు క్రీస్తు యొక్క నామమును తీసుకొన్నప్పుడు, అదే మనగా అతడు క్రీస్తుకు ఒక ప్రతినిధిగా యుండబోవు చున్నాడు (2 కొరింధీ 5:20–21) నీ యొక్క ప్రతి కదలికను నీవు గమనించాలి. కారణమేమనగా ఎవరోనిన్ను కనిపెడుతున్నారు (1కొరింధీ 4:9). మరియు, దీనిలో, నీ అంతరంగములో దేవుడు ఏమిచేశాడో, అది ప్రతిభింభిస్తుంది. (21)

నా చిన్న పక్షి రాజు కధవలెయున్నది. అది తన తల్లి అరుపును విన్నప్పుడు, ఆది ఎరిగి యున్నది, దానికి మరియు కోడి అరుపుకు మధ్య ఎంతో తేడా యున్నది. కారణమేమనగా అది గ్రుడ్డు నుండి వచ్చిన ఒక పక్షిరాజై యున్నది. అది అప్పుడే ఒక పక్షి రాజుగా చేయబడినది. కాదు. అది ఎల్లప్పుడు ఒక ఒక పక్షిరాజై యుండెను. మరియు ఒక క్రైస్తవుడు, ఎల్లప్పుడు క్రైస్తవుడైయున్నాడు. అకారణమును బట్టియే, విడాకులు, నీకు విడాకులివ్వబడినప్పుడు, నీవు దానిలోనికి వలవేయబడ్డావు. చూడు, నీ మొదటి తల్లిదండ్రుల ద్వారా, ఆదాము మరియు హవ్వ నీవు స్వభావ రీత్యా ఒక పాపిగా మారావు, అలా యుండుట నీకు ఇష్టము లేదు, కాని  ఇప్పుడు నీవు సువార్తను విన్నావు, మరియు వినుట ద్వారా విశ్వాసము కలుగును (రోమా 10:17) ప్రత్యక్షత వినుట ద్వారా వస్తుంది. అక్కడ ఏదో నీ అంతరంగములో వున్నది. (22)

ఒక రోజున అది సమాప్తము కాబోవు చున్నది. నేను నా చివరి సారి ప్రసంగిస్తాను. మరియు ఆ పాత బైబిలును చివరిసారిగా మూసివేస్తాను, అది నిజము, లేక వాటిలో ఒకటి, చివరి పాటను నేను పాడతాను. నా చివరి ప్రసంగమును చేస్తాను. నేను చివరి రోగికి ప్రార్ధన  చేస్తాను. ఒకే సారి నేను సమస్తమును చేస్తాను, మరియు నేను ఇక ఎంత మాత్రము మధ్యుడుగావుండను ఇక్కడ నా శరీరములో, మధ్యమైన చక్రములో తిరుగుచున్నవి, నా చేతులు అందుకొనునట్లు చేస్తున్నవి, నా కన్నులు చూచునట్లు చేస్తున్నవి. నా పెదవులు మాట్లాడునట్లు చేస్తున్నవి. ప్రతిచక్రము అక్కడ తిరుగుచున్నది. అవి నిలిచిపోతాయి. అంతమట్టుకే, కాని సోదరుడా, ఆ అంతరంగములో యున్న చిన్నది, అప్పుడు అది ఎక్కడికో వెళు తుంది, అది అప్పుడు మరి కొంచెము ఎత్తు ఎక్కుతుంది. నేను ఒక శరీరమును కలిగియుండ లోపుచున్నాను, ఆ పైన అది నా కొరకు ఎదురు చూస్తున్నది. చేతులతో చేయబడినది కాదు, కాని దేవుని ద్వారా తయారు చేయబడినది. (2 కొరింథీ 5:1-9) (23)

Reference:

1. "Calling Jesus On The Scene" (63-0804E), par. 48-52
2. Show Us The Father (63-0606), par 1909
3. "The Deity of Jesus Christ" (49-1225), par. 82
4.There is a Man Here That Can Turn On the Light" (63-1229M), par. 212
5. "Divine Healing" (54-1219M), par. 164-166
6. "From That Time" (61-04158), par. E-44
7. "Who Is This" (59-0510E), par. E-11
8 "Lamb and Dove" (60-0805), par. E-10.
9. The Mark of the Beast and the Seal of God, Part 1" (61-0216), par. E-28
10 The True Easter Seal" (61-0402), par. 126
11. Strait Is The Gate" (59-0301M), par 99
12. "The Way Back" (62-1123), par. E-44
13. "Blasphemous Names" (62-1104M), par
14. The Faith That Was Once Delivered to the Saints" (53-1129A), par. E50-E51. 135-138
15. "Desperations" (63-0901E), par, 67
16. Influence" (63-1114), par. 29-30
17. "The Seed Is Not Heir With The Shuck" (65-0218), par. 85
18 "Believing God'(52-0224), par 90
19. Questions and Answers (64-0830E), par 31
(20 The Voice of the Sign" (64-0313), par. 192
(21) "Influence" (63-1130B), par, 19-20
(22) Works Is Faith Expressed (65-1126), par 126
(23)"He Swore By Himself(54-1212), par. 263-264

Spiritual Building Stone No. 56 (New 2017) from the Revealed Word of this | hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg. Germany, www.biblebelievers.de,

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it. (Bro. Branham in "Conduct-Order-Doctrine".pg.724).

Daniel Kattupalli
(PO) Kuntamukkala, (Via). Mylavaram
Krishna Dist, A.P.Pin-521 230.

Cell: 8919519207 email: dkattupalli@gmail.com